సినీగీతాల సంకలనం : పాటలో ఏముంది నా మాటలో ఏముంది-1(స్వీయసినీగీత చరిత్ర), పాటలో ఏముంది నా మాటలో ఏముంది-2(స్వీయసినీగీత చరిత్ర), పగలే వెన్నెల (సినీగీతాల సంకలనం), తేనె పాటలు (లలితగీతాలు), సినారె గీతాలు.

పరిశోధన గ్రంథాలు : ఆధునికాంధ్ర కవిత్వము-సంప్రదాయములు ప్రయోగములు, తెలుగు కవిత లయాత్మకత.

అనువాదాలు: మీరాబాయి (మీరాపదాలకు తెలుగు అనువాదం), శిఖరాలు లోయలు అనువాద కవితలు), ముత్యాల కోకిల (సరోజినీనాయుడు ఆంగ్లకవితలకు అనువాదం), దట్స్ వాట్ ఐ సెడ్ & మూవింగ్ స్పిరిట్ (ఆంగ్ల కవితలు).

ఇతర రచనలు: నారాయణరెడ్డి నాటికలు, సోవియట్ రష్యాలో పదిరోజులు (యాత్రాచరిత్ర), పాశ్చాత్య దేశాల్లో యభై రోజులు (యాత్రా చరిత్ర),అమరవీరుడు భగత్ సింగ్ (బుర్రకథ), జ్వాలగా జీవించాలని, నా చూపు రేపటి వైపు, ఏవీ ఆ జీవనిధులు, కలిసి నడిచే కాలం,సమూహం వైపు, లేత కిరణాలు, విశ్వం నాలో ఉన్నపుడు, ముచ్చటగా మూడువరాలు, జాతికి ఊపిరి స్వాతంత్ర్యం, వాక్కుకు వయసు లేదు, క్షేత్రబంధం, అలలెత్తే అడుగులు, నా రణం మరణం పైనే!, మందారమకరందాలు (వ్యాఖ్యానం).

దాశరథి రంగాచార్య రచనలు: రంగాచార్యులు నవలలు, ఆత్మకథ, వ్యాసాలు, జీవిత చరిత్రలు, సంప్రదాయ సాహిత్యం తదితర సాహితీప్రక్రియల్లో ఎన్నో రచనలు చేశారు.

నవలలు: మోదుగుపూలు, చిల్లర దేవుళ్ళు, జనపదం, రానున్నది ఏది నిజం?

కథా సంకలనాలు: నల్లనాగు, **ఆత్మకథ:** జీవనయానం

అనువాదాలు: నాలుగు వేదాలు, ఉమ్రావ్ జాన్ అదా, దేవుని పేరిట, రణరంగం, ఇఖ్బాల్ కవితలు, అనువాద కథలు, ఉర్దూ మదిర

కవిత్వం: మానస కవిత, జనరంగం, భారత సూక్తము

జీవిత చరిత్ర రచనలు: శ్రీమద్రామానుజాచార్యులు, బుద్ధుని కథ, మహాత్ముడు

సరళ వచనాలు : శ్రీమద్రామాయణం, శ్రీ మహాభారతం

వ్యాస సంకలనాలు: శబ్దశ్వాస, వేదం-జీవననాదం, శతాబ్ది, అక్షరమందాకిని

ఈ నలుగురు సాహితీమూర్తుల పైన సూచించిన రచనలపైనే కాకుండా వారి జీవితానికి, సాహిత్యానికి, వ్యక్తిత్వానికి సంబంధించిన మరే ఇతర సంబంధిత అంశాలపైనైనా వ్యాసం రాయవచ్చు.

సదస్సు నుండి ఆశిస్తున్న ఫలితాలు: సాహితీ మూర్తుల సాహిత్యమనే 'ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానలమెంతో' అన్న విధంగా వారి జీవితం సాహిత్యంను అందమైన సృజనాత్మక హరివిల్లుగా, వారి సాహిత్య సోయగాలను వెలికి తీసి, తెలుగు సాహిత్యంలో నిలిచిపోయేలా ఈ సదస్సు పత్రాలను పుస్తకరూపంలో (ఐ ఐ ఎం సి జర్నల్ గా) మీ ముందుకు తీసుకురావడమే మా ఈ సదస్సు అంతిమ లక్ష్యం.

ముఖ్యమైన తేదీ: పూర్తి పరిశోధనా పత్రాలు పంపడానికి చివరి తేది :**01 సెప్టెంబర్, 2025**

పత్ర సమర్పకులకు/వ్యాస కర్తలకు సూచనలు, సలహాలు:

1.పై అంశాలలో అనుభవమున్న అంశంపై పూర్తి పరిశోధనా పత్రాన్నీ A4 సైజులో 3-5 పుటలకు మించకుండా పంపాలి. సత్వర ఉత్తర ప్రత్యుత్తరాలకు మీ పూర్తి వివరాలు (పేరు, వృత్తి, హోదా, పాఠశాల/కళాశాల చిరునామ), మొబైల్ నంబరు, మెయిల్ ఐడి తప్పక తెలుపగలరు లేనిచో ప్రచురణకు అంగీకరించబడవు.

2.వ్యాస రచనకు తోడ్పడిన ఆధార గ్రంథాల వివరాలను పత్రం చివర సూచించాలి.

3.వ్యాస రచనలో రచయితలు పరిశోధనా పద్ధతులను తప్పక పాటించాలి.

4.పరిశోధనా వ్యాసాల్లో అక్షర, భావ దోషాలున్నా మీదే బాధ్యత.

5.సదస్సులో పాల్గొని పత్రసమర్పణ చేసిన వారికి మాత్రమే ప్రశంసా పత్రం ఇవ్వబడును.

6.**ఫార్మాట్:** అను7 లో టైటిల్ ఫాంట్ సైజు 14, సైడ్ హెడ్డింగ్స్& పూర్తి పత్రం ఫాంట్ సైజు 12 , 1.5 లైన్ స్పేసింగ్ తో వర్డ్ ఫైల్ &పి డి ఎఫ్ ఫైల్ ను పంపించగలరు. సత్వర ఉత్తర ప్రత్యుత్తరాలకు మీ వివరాలు (పేరు, వృత్తి,హోదా, పాఠశాల/కళాశాల చిరునామ), మొబైల్ నంబరు, మెయిల్ ఐడి పూర్తి వ్యాస పత్రం మొదట తప్పక రాయగలరు.

7.teluguseminar@iimchyd.ac.in అనే మెయిల్ కు పూర్తి పరిశోధనా వ్యాస పత్రాలను పంపగలరు.

8.**రిజిస్ట్రేషన్ రుసుము:** ఆచార్యులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పరిశోధక విద్యార్థులు, ఇతరులు రిజిస్ట్రేషన్ రుసుము **రూ.500/-** చెల్లించాలి. అట్టి రుసుమును **Beneficiary Name :** Principal, Indian Institute of Management and Commerce **A/C No :** 08711132000217 **Name of the Bank :** Punjab National Bank **Branch** : Saifabad **IFSC Code :** PUNB0397200 కు పంపి, తర్వాత దాని స్క్రీన్ షాట్ ను పూర్తి పత్రంతో జతజేసి పైన సూచించిన మెయిల్ ఐడికి పంపగలరు.

9.**ప్రోత్సాహక బహుమతులు:** జాతీయ సదస్సులోని ప్రతి కవికి సంబంధించిన పత్రాలనుండి ప్రథమ, ద్వితీయ ఉత్తమ పత్రాలను ఎంపిక చేసి వరుసగా 1500/-, 1000/- రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రధానం చేయబడతాయి.

10.తుది నిర్ణయం నిర్వహకులదే.

11.ఆర్థిక వనరుల దృష్ట్యా పత్ర సమర్పకులు తమ సదుపాయాలను స్వయంగా తామే ఏర్పాటు చేసుకోవాలి. సదస్సు రోజున మాత్రమే భోజన సదుపాయం ఏర్పాటు చేయబడును.

12.ఈ జాతీయ సదస్సులో సమర్పించబడిన పరిశోధన వ్యాసాల నుండి సమీక్ష కమిటీచే ఎంపిక కాబడిన వ్యాసాలను ఐ ఎస్ ఎస్ ఎన్ జర్నల్ లో ప్రచురించి అందరికీ అందజేయాలని నిర్వాహకులుగా మేము భావిస్తున్నాము.

13.ప్లాగరిజం లేకుండా, పరిశోధనా విలువలతో రాసిన వ్యాసాలు మాత్రమే సమీక్షించబడతాయి. సమీక్షలో సూచించిన సవరణలు అన్ని పూర్తి చేస్తేనే వ్యాసాలు ప్రచురణకు అంగీకరించబడతాయి.

14.వ్యాసరచనలలో పేర్కొన్న అంశాలకు రచయితలే బాధ్యులని అంగీకార పత్రాన్ని జతపరచాలి.

15.ఈ జాతీయ సదస్సుకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణను తెలుసుకోవాలనుకునే వారు సదస్సు ప్రత్యేక వాట్సప్ గ్రూపులో కింది లంకె ద్వారా జాయిన్ కాగలరు.

https://chat.whatsapp.com/KdsoBgHQF99GjgTuBFA17X?modeRac_t

ఈ సదస్సు విజయవంతం కావడానికి మీ సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తూ....సదస్సుకు సంబంధించిన సందేహాలకు, ఇతర సమాచారానికి సదస్సు సంచాలకులను సంప్రదించగలరు.

సదస్సు గౌరవ సంచాలకులు

శ్రీ కూర రఘువీర్, ప్రాచార్యులు

ఐ ఐ ఎం సి డిగ్రీ మరియు పీజీ కళాశాల (అటానమస్)

డా.జయప్రకాష్, సంపాదకులు

తెలుగు భాషా చైతన్య సమితి

చరవాణి: 9550002354

సదస్సు సంచాలకులు	సదస్సు నిర్వాహక సంఘం సభ్యులు
శ్రీ రామకృష్ణ ఇరుకుల్ల	శ్రీమతి జి.సుష్మ - 9912244706
తెలుగు శాఖాధ్యక్షులు	శ్రీమతి ఎస్.మాధవి - 7382183258
చరవాణి: 9885521904	డా. ఆర్.రాఘవేంద్రరావు - 9573027171
	శ్రీ టి.శ్రీనివాస్ - 9848057951

21001:2018 Certified College

ప్రజా కవి కాళోజి నారాయణరావు 111వ జయంతి, మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి, విశ్వంభర డా.సి.నారాయణరెడ్డి 94వ జయంతి, అభినవ వ్యాసుడు దాశరథి రంగాచార్యులు 97వ జయంతిని పురస్కరించుకొని

తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా...

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ కామర్స్
డిగ్రీ& పీజీ కళాశాల (అటానమస్) (వాసవి ఫౌండేషన్),
తెలుగు శాఖ మరియు తెలుగుభాషా చైతన్య సమితి
సంయుక్త ఆధ్వర్యవంలో నిర్వహిస్తున్న

ఒక రోజు జాతీయ సదస్సు

"సాహితీ మూర్తుల సాహిత్య సమాలోచన"

(తెలంగాణ ప్రముఖ కవులు కాళోజి నారాయణరావు,
దాశరథి కృష్ణమాచార్య, సినారె, దాశరథి రంగాచార్యులు జీవితం సాహిత్యం)

10వ తేదీ సెప్టెంబర్, 2025 (బుధవారం)
ఉదయం 9 గంటల నుండి

వేదిక: చల్లా సోమ్ రాజ్ రామ్ సభా వేదిక , ఐ ఐ ఎం సి కళాశాల ప్రాంగణం, లక్డీకాపుల్, హైదరాబాద్





ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ కామర్స్
డిగ్రీ మరియు పీజీ కళాశాల (అటానమస్)

న్యాక్ నుండి ఏ+ గ్రేడ్ & ISO:21001:2018 గుర్తింపు పొందిన కళాశాల

చిరునామా: 6-1-91, టెలిఫోన్ భవన్ ప్రక్కన , ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004

ముఖ్య పోషకులు
ఆచార్య వంగపల్లి విశ్వనాథం
కళాశాల అధ్యక్షులు

పోషకులు
శ్రీ చల్లా ప్రసన్నకుమార్
కళాశాల గౌరవ కార్యదర్శి & కరస్పాండెంట్

సదస్సు గౌరవ సంచాలకులు
శ్రీ కూర రఘువీర్
ప్రాచార్యులు

సదస్సు కార్యదర్శులు
డా. డి.తిరుమలరావు - డీన్ (విద్యా సంబంధ)
డా. జి.సంతోషి - డీన్ (నిర్వహణ సంబంధ)

సదస్సు సంచాలకులు
శ్రీ రామకృష్ణ ఇరుకుల్ల
తెలుగు శాఖాధ్యక్షులు

సదస్సు నిర్వాహక సంఘం సభ్యులు
శ్రీ సి ఆర్ వి ఎస్ ఎస్ దీపక్ - శాఖాధ్యక్షులు, హిందీ విభాగం
శ్రీమతి జి ఎ వి కళ్యాణి - శాఖాధ్యక్షులు, సంస్కృతం విభాగం
శ్రీమతి జి.సుష్మ - సహాయాచార్యులు, సంస్కృతం విభాగం
శ్రీమతి ఎస్.మాధవి - సహాయాచార్యులు, సంస్కృతం విభాగం
డా. ఆర్.రాఘవేంద్రరావు - అధ్యక్షులు, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం
శ్రీ టి.శ్రీనివాస్ - సీనియర్ సహాయాచార్యులు, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం

కళాశాల గురించి : 1973లో వాసవి ఫౌండేషన్ వారి సౌజన్యంతో ప్రారంభమైన **ఐ ఐ ఎం సి కళాశాల** మొదటి సంవత్సరం నుండి మొదలు గోల్డెన్ జూబ్లీ సంవత్సరం పూర్తి చేసుకొని ఇప్పటి వరకు విద్యావికాసంతో పాటు సామాజిక సేవ కూడా చేస్తున్నదని గర్వంగా తెలుపుతున్నాం. మా కళాశాల జంట నగరాల్లోని అత్యుత్తమ కామర్స్ అండ్ మేనేజ్మెంట్, సైన్స్ కళాశాలల్లో 1, 2 స్థానాలను ఆక్రమిస్తోంది. యూ జి సి చే గుర్తించబడి నాక్ మూడవ సర్కిల్లో 3.27 పాయింట్లు సాధించి ఏ+ గ్రేడు పొందింది. అదేవిదంగా విద్యలో నాణ్యతా ప్రమాణాల ఆధారంగా ఐ ఎస్ ఓ: 21001:2018 గుర్తింపు పొందిన కళాశాలగా అవతరించింది. ఇది కళాశాల గురించి కేవలం స్థూలపరిచయం మాత్రమే. మా కళాశాల పూర్తి వివరాల కొరకు మా కళాశాల వెబ్సైట్ www.iimchyderabad.com ను సందర్శించగలరు.

సదస్సు గురించి : కాళోజి నారాయణరావు 111వ జయంతి, దాశరథి కృష్ణమాచార్య శతజయంతి, డా. సింగిరెడ్డి నారాయణరెడ్డి 94వ జయంతి, దాశరథి రంగాచార్యులు 97వ జయంతిని పురస్కరించుకొని వారి జీవితం మరియు సాహిత్య సేవ గురించి ఇప్పటి సమాజానికి తెలియజేసేలా ఈ జాతీయ సదస్సును నిర్వహించ తలపెట్టాము.

సదస్సు ఉద్దేశ్యం : తెలంగాణ ప్రముఖ సాహితీ మూర్తుల సాహిత్య సమాలోచనలో భాగంగా పత్ర సమర్పకులు కాళోజి, దాశరథి కృష్ణమాచార్య, సినారె, దాశరథి రంగాచార్య కవిత్వంలో వివిధ అంశాలపై అన్ని కోణాలలో సమగ్రంగా పరిశోధన చేసి పత్ర సమర్పణ చేయడం అలాగే పరిశోధకుల ఈ పరిశోధనలు భావి పరిశోధకులకు విషయ సామాగ్రిని అందజేస్తాయని ఆశిస్తున్నాం. ఎంతో విశిష్టమైన విలువైన పత్ర సమర్పణలు కాలగర్భంలో కలిసిపోకుండా పీర్ రివ్యూ కమిటీ చేత ఎంపిక కాబడిన పత్ర సమర్పణలు ఐ ఐ ఎం సి జర్నల్ లో ప్రచురితం చేసి భవిష్యత్ తరాలకు అందించే ప్రయత్నం చేస్తున్నాం. ఈ సదస్సు గురించిన సమాచారాన్ని మీ సాహితీ మిత్రులకు, ఆచార్యులకు, అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు, పరిశోధక విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు తెలియజేసి మా ప్రయత్నానికి సహకరించాల్సిందిగా కోరుతున్నాము.

సదస్సు నేపథ్యం : **కాళోజీ నారాయణరావు** (9 సెప్టెంబర్ 1914-13 నవంబర్ 2002) ఒక భారతీయ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఫాసిస్ట్ వ్యతిరేకి మరియు తెలంగాణ రాజకీయ కార్యకర్త. ఆయనకు 1992లో పద్మ విభూషణ్ లభించింది. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా గౌరవించింది. తెలంగాణ భాషలో సాహిత్య రంగంలో కృషి చేసిన వారికి తెలంగాణ ప్రభుత్వం కాళోజి సాహితీ పురస్కారం అందజేస్తుంది.

దాశరథిగా పేరు గాంచిన **దాశరథి కృష్ణమాచార్యులు** (జూలై 22, 1925 - నవంబర్ 5, 1987) తెలంగాణకు చెందిన కవి, రచయిత. నిజాం ప్రభువును ఎదిరిస్తూ రచనలు చేశాడు. తెలంగాణ విముక్తి కోసం కృషి చేశాడు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికీ ప్రేరణనందించిన కవి దాశరథి. పలు సినిమాలకు గేయరచయితగా పనిచేశాడు. ప్రతి సంవత్సరం దాశరథి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సాహిత్యరంగంలో కృషిచేసినవారికి తెలంగాణా ప్రభుత్వం దాశరథి సాహితీ పురస్కారం అందజేస్తోంది.

సి.నా.రె.గా పేరొందిన **సింగిరెడ్డి నారాయణరెడ్డి** (జూలై 29, 1931 - జూన్ 12, 2017)తెలుగు కవి, సాహితీవేత్త. ఆరంభంలో సికింద్రాబాదు లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరి, అటు తర్వాత నిజాం కళాశాలలో అధ్యాపకుడిగా పని చేశాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు, బహుమతులు పొందాడు.తెలుగు చలన చిత్ర రంగంలో అతను రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన ఎనలేని సేవలకు గాను అతనికి 1988లో విశ్వంభర కావ్యానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది.ఇతని పరిశోధన గ్రంథం "ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు" అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరు పొంది ఎంతో మంది పరిశోధకుల పరిశోధనలకు ఆధార గ్రంథం అయ్యింది.రచనారంగమే కాక అతను తెలుగు సాహిత్య పత్రికగా స్రవంతి సాహిత్య మాసపత్రికను నిర్వహించారు.భారత రాష్ట్రపతి అతన్ని 1997 లో రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేశారు. ఆరేళ్ళపాటు సభలో అయన ప్రసంగాలు, చర్చలు, ప్రస్తావనలు అందరి మన్ననలనూ అందుకున్నాయి.1993 నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడిగా విలక్షణ కార్యక్రమాలు రూపొందించి తెలుగు భాషా సాహిత్య, సాంస్కృతిక అభ్యుదయానికి తోడ్పడ్డారు.

దాశరథి రంగాచార్య (ఆగస్టు 24, 1928 - జూన్ 8, 2015) సాహితీవేత్త, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు.సాయుధ పోరాట కాలంలో ఉపాధ్యాయునిగా, గ్రంథపాలకునిగా పనిచేశారు. సాయుధపోరాటం ముగిసాకా సికిందరాబాద్ పురపాలక కార్పోరేషన్లో 32 ఏళ్ళు పనిచేసి ఉద్యోగవిరమణ చేశారు.దాశరథి రంగాచార్యులు విశిష్టమైన సాహిత్యాన్ని సృష్టించి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. తెలంగాణ పోరాట క్రమానికి నవలల రూపం కల్పించడం, తెలంగాణ ప్రాంత చారిత్రిక, సామాజిక, రాజకీయ పరిణామాలకు ప్రతిబింబంగా రచించిన ఆత్మకథ జీవనయానం వంటివి సాహిత్యంపై చెరగని ముద్ర వేశాయి. వేదం లిపిబద్ధం కారాదనే నిబంధనలు ఉండగా ఏకంగా తెలుగులోకి అనువదించడం వంటి విప్లవాత్మకమైన పనులు చేపట్టారు. తెలుగులోకి వేదాలను అనువదించి. మహాభారతాన్ని సులభవచనంగా రచించినందు వల్ల రంగాచార్యులు "అభినవ వ్యాసుడు" గా సాహిత్యచరిత్రలో స్థానం సంపాదించుకున్నారు. వీరు రచించిన కవితలు, రచనలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్నికలిగిస్తున్నాయి ఈ ఉత్తేజమే మా సదస్సుకు నేపథ్యం.

సదస్సు లక్ష్యం, లక్ష్యాలు : ఈ సదస్సు లక్ష్యం తెలంగాణకు సంబంధించిన నలుగురు సాహితీ మూర్తుల బహుముఖ సాహిత్య కృషిని సమగ్రంగా పరిశీలించడం, ముఖ్యంగా తెలుగు సాహిత్య, సినిమా రంగాల్లో, వివిధ ప్రక్రియలలో వారి ప్రభావాన్ని లోతుగా విశ్లేషించడమే ప్రధాన లక్ష్యం. వారు కేవలం కవులు గానే కాకుండా, సినిగేయ రచయితలు, కథకులు, నవలాకారులు, సమీక్షకులు, గాయకులు, అనువాదకులుగా పేరుపొందారు.ఈ సదస్సు ద్వారా వారి విశేషమైన సాహితీ కృషిని లోతుగా అధ్యయనం చేసి, బావి తరాలకు అందించాలనేది మా ఈ సదస్సు లక్ష్యం.

పత్ర శీర్షికలు : ఆసక్తి, అభిరుచి కలిగిన ఆచార్యులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విమర్శకులు, కవులు, రచయితలు, సాహిత్య పరిశోధకులు, విద్యార్థులు, సాహిత్యాభిమానులు, మరియు ఇతరుల నుండి కింది అంశాల్లో విలువైన పరిశోధనాపత్రాలను ఆహ్వానిస్తున్నాం.

కాళోజీ నారాయణరావు రచనలు : అణా కథలు, నా భారతదేశయాత్ర, పార్థివ వ్యయము, కాళోజి కథలు, నా గొడవ, జీవన గీత, తుదివిజయం మనది, తెలంగాణ ఉద్యమ కవితలు, ఇదీ నా గొడవ, బాపూ!బాపూ!!బాపూ!!! మొ. నవి

దాశరథి కృష్ణమాచార్య రచనలు : **కవితా సంపుటాలు:** అగ్నిధార, రుద్రవీణ, మహాంధ్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితాపుష్పకం, ధ్వజమెత్తిన ప్రజ, తిమిరంతోసమరం, ఆలోచనాలోచనాలు, మార్పు నా తీర్పు, నేత్రపర్వం, ఖబడ్దార్ చైనా, అమృతవల్లి తెలుగుతల్లి, జ్వాలా లేఖిని, మహాబోధి మొ.నవి.

దాశరథి కథలు , లలితగీతాలు, నాటికలు, వచన రచనలు, గజళ్ళు, రుబాయిలు, గాలిబ్ గీతాలు, బాలసాహిత్యం, అనువాదాలు, దాశరథి సినిమాపాటలు, దాశరథి యాత్రాస్మృతి, అభినవ దాశరథీ శతకము.

దాశరథి జీవితం, రచనలు - ఉద్యమ స్ఫూర్తి, దాశరథి రచనలు - జాతీయ దృక్పథం, దాశరథి రచనలు - అభ్యుదయ దృక్పథం, దాశరథి రచనలు - సంప్రదాయ దృక్పథం, దాశరథి రచనలు - సామాజిక, రాజకీయ దృక్పథం, దాశరథి - పద్య కవితా వైభవం, దాశరథి - ఛందోవైవిధ్యం, దాశరథి కవిత్వం -ఆలంకారికత, తెలుగు సాహిత్యంలో దాశరథి స్థానం, దాశరథికి ఆకాశవాణితో గల సంబంధం, దాశరథి జీవితం, సాహిత్యం - మనోవైజ్ఞానిక విశ్లేషణ, దాశరథి సాహిత్యంపై వచ్చిన పరిశోధన, విమర్శా గ్రంథాలు , దాశరథి ఇతర రచనలు.

డా.సి.నారాయణరెడ్డి రచనలు: **గేయకావ్యాలు :** స్వప్నభంగం, నాగార్జునసాగరం, కర్పూర వసంతరాయలు, విశ్వనాథనాయకుడు, ఋతుచక్రం, జాతిరత్నం, సమదర్శనం (గేయసూక్తులు), గాంధీయం (గేయసూక్తులు), జలపాతం (పద్య గేయ సంపుటి), తరతరాల తెలుగు వెలుగు (నృత్యగేయరూపకం), రామప్ప (రేడియో రూపకం)

వచనకవితా సంపుటాలు : విశ్వంభర (వచనకవితలో సమగ్ర కావ్యం), నారాయణరెడ్డి గేయాలు, దివ్వెలమువ్వలు, అక్షరాలగవాక్షాలు, మధ్యతరగతి మందహాసం, మంటలూ-మానవుడూ, ముఖాముఖి,మరోహరివిల్లు, మనిషి-చిలక, ఉదయం నా హృదయం, మార్పు నా తీర్పు, తేజస్సు నా తపస్సు, ఇంటి పేరు చైతన్యం, సప్తతి ఒక లిప్తగా,రెక్కల సంతకాలు, కొనగోటి మీద జీవితం,మనిషిగా ప్రవహించాలని, నడక నా తల్లి, కాలం అంచుమీద, కవిత నా చిరునామా, ఆరోహణ, దృక్పథం, భూగోళమంత మనిషి బొమ్మ, నింగికెగిరిన చెట్లు, కలం అలిగింది, దూరాలను దూసుకొచ్చి, వ్యక్తిత్వం, రెక్కలు, ముఖాముఖి, వచనకవిత (సినీకవి మనస్ నివాళి), ప్రపంచ పదులు, కలం సాక్షిగా (ద్విపదులు), గదిలో సముద్రం (గజళ్లు ,వచనకవితలు), తెలుగు గజళ్లు, సినారె గజళ్లు, భూమిక (కావ్యం) మట్టి మనిషి ఆకాశం (కావ్యం), మధనం (కావ్యం), విశ్వగీతి (దీర్ఘగీతం), మృత్యువు నుంచి (సుదీర్ఘకవిత-మరికొన్ని కవితలు)

వ్యాసాలు: పరిణత వాణి, వ్యాసవాహిని (సాహిత్యవ్యాసాలు), సమీక్షణం, (వ్యాససంకలనం), మా ఊరు మాట్లాడింది (వ్యాసాల,పాటల సంపుటి)

గేయనాటికలు: అజంతా సుందరి, వెన్నెలవాడ, నవ్వనిపువ్వు